"మధురమైన పిల్లలూ - జ్ఞానసాగరుడైన తండ్రి ద్వారా మాపై జ్ఞానవర్షం కురుస్తోంది, దీనిద్వారా మేము పావనముగా అయి మా పెద్ద ఇంటికి వెళతాము అన్న నషాలోనే సదా ఉండండి."

ప్రశ్న:- పిల్లలైన మీ నిశ్చయం ఏ ఆధారముపై ఇంకా పక్కాగా అవుతూ ఉంటుంది ?

జవాబు:- ప్రపంచంలో ఎంతగా ఉపద్రవాలు పెరుగుతూ ఉం టాయో , మీ దైవీ వృక్షము ఎంతగా వృద్ధి చెందుతూ ఉంటుం దో అంతగా పాత ప్రపంచం నుండి మీ హృదయం తొలగిపోతూ ఉంటుంది , మీ నిశ్చయం పక్కా అవుతూ ఉంటుంది , విహంగమార్గపు సేవ జరుగుతూ ఉంటుంది . ధారణపై అటెన్షన్ ఉంచుతూ ఉన్నట్లయితే బుద్ధిలో ధైర్యము పెరుగుతూ ఉంటుంది , అపారమైన సంతోషంలో ఉంటారు .

ఓం శాంతి . శివబాబాను స్మృతి చేయండి అని పిల్లలకు రోజూ చెప్పవలసిన అవసరం లేదు. పిల్లలకు తాము శివబాబా సంతానమని తెలుసు, కావున చెప్పవలసిన అవసరం లేదు. శివబాబా మనల్ని వీరి ద్వారా చదివిస్తారు. ఇది జ్ఞానసాగరుని జ్ఞానవర్షం. జ్ఞానసాగరుడు ఇప్పుడు తమపై జ్ఞానవర్షమును కురిపిస్తున్నారని పిల్లల బుద్ధిలో ఉంది. ఎవరైతే వచ్చి పిల్లలుగా అవుతారో వారి పైనే నేను జ్ఞానవర్షమును కురిపిస్తాను, పిల్లల సమ్ముఖంలో ఉంటాను అని బాబా చెబుతారు. ఇప్పుడు పిల్లలు సమ్ముఖములో కూర్చున్నారు, బాబా ఘడియ ఘడియ సమ్ముఖంగా ఉన్నారు అన్న నషాను కలిగిస్తూ ఉంటారు, మళ్ళీ మాయ నషాను దించేస్తుంది. కొందరిది పూర్తిగా దించేస్తుంది, కొందరిది తక్కువగా దించేస్తుంది. సాగరుని వద్దకు రిఫ్రెష్ అయ్యేందుకు అనగా మురళి పాయింట్లను ధారణ చేసి డైరెక్షన్లు తీసుకునేందుకు వచ్చామని పిల్లలకు తెలుసు. మనము వారిముందు కూర్చున్నాము. ఈ జ్ఞానసాగరుని జ్ఞానవర్షము ఒకేసారి కురుస్తుంది. పతితులను పావనంగా తయారుచేసేందుకే తండ్రి వస్తారు. హే పతితపావనా... అని మహిమను కూడా గానం చేస్తారు. సత్యయుగంలో ఇలా పిలవరు, అక్కడ జ్ఞానసాగరుని జ్ఞానవర్షము ద్వారా పావనంగా అయి ఉన్నారు. జ్ఞానంతోపాటు మళ్ళీ వైరాగ్యం కూడా ఉంది. దేనిపై వైరాగ్యము? పాత పతిత ప్రపంచంపై బుద్ధి ద్వారా వైరాగ్యము కలుగుతుంది. ఇప్పుడు తాము కొత్త ప్రపంచంలోకి వెళ్ళనున్నారని పిల్లలకు బుద్ధి ద్వారా తెలుసు. పాత ప్రపంచాన్ని వదలాలి- దీనినే వైరాగ్యము అని అన్నారు. ఏ విధంగా తండ్రి కొత్త ఇంటిని నిర్మిస్తే పాతదాని నుండి బుద్ధియోగం తొలగి కొత్తదానిపై మగ్నమైపోతుందో, పాతదానిని వదిలేసి కొత్తదానిలోకి వెళ్ళాలి అని భావిస్తారో అలాగే పిల్లలు కూడా త్వరత్వరగా స్వర్గస్థాపన జరిగిపోవాలి, అప్పుడు మనం మన ఇంటికి వెళ్ళవచ్చు, సుఖంగా ఉండవచ్చు అని లోలోపల అనుకుంటూ ఉండవచ్చు. మొదట మనం ప్రియునితోపాటు ఇంటికి వెళతాము, ఇది పుట్టినిల్లు, ఇది చిన్నది. ఆ పెద్ద తండ్రి ఇల్లు పెద్దది. అది ఆత్మలందరి ఇల్లు అని మీకు తెలుసు. ఇది పిల్లలైన మీ బుద్ధిలో ఉంది, ఇది ఇంకెవరి బుద్ధిలోనూ లేదు. ఇంతకుముందు అంధకారము ఉండేది, ఇప్పుడు ప్రకాశము ఉంది. జ్ఞానమును అందరూ తీసుకోరని కూడా మీకు తెలుసు. ఇంటికైతే అందరూ తప్పకుండా వెళతారు. ఇప్పుడు మనం మన ఇంటికి వెళుతున్నామని పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. శ్రీమతంపై మీరు అర్హులుగా అవుతున్నారు. స్వర్గానికి అర్హులుగా అవ్వాలి. ఒకటేమో, నన్ను స్మృతి చేస్తే వికర్మలు వినాశనమైపోతాయి, ఇంకొకటి చక్రమును త్రిప్పండి. సృష్టిచక్రము ఎలా తిరుగుతుంది, దీని ఆయువు ఎంత, ఎవరు ఎప్పుడు వస్తారు, దీనినంతటినీ తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మనుష్యులు **84** లక్షల జన్మలు తీసుకుంటారు అని అంటారు. అలా అందరూ తీసుకుంటారా? **84** జన్మలు ఉంటాయని ఇప్పుడు మీకు తెలుసు. దాని లెక్క కూడా ఉంది. అందరూ **84** జన్మలు తీసుకోరు, ప్రారంభం నుండి పునర్జన్మలలోకి వస్తూ ఉంటారు. చివరిలో కొందరికి **1, 2** జన్మలు కూడా ఉంటాయి. ప్రారంభంలో ఎవరైతే వస్తారో వారు **84** జన్మలు తీసుకుంటారు. ఉదాహరణకు ఈ లక్ష్మీనారాయణులు **84** జన్మలు తీసుకుంటారు. మనుష్యులు వీరి ఆలయాలలోకి వెళతారు కాని వారికేమీ తెలియదు. భగవాన్, భగవతీలను దర్శనం చేసుకునేందుకు వెళతారు కాని, వీరి రాజధాని ఎలా స్థాపన అయ్యింది అన్నది ఏమీ తెలియదు. ఎవరినైతే పూజిస్తారో వారి కర్తవ్యమును గూర్చి కూడా తెలియకపోతే వారి పూజ ఇక ఎందుకు, పూజ ఉపయోగమేమిటి? కావుననే దానిని అంధశ్రద్ధ అని అంటారు. జప తపాదులు, తీర్థయాత్రలు మొదలైనవి చేస్తారు, వీటి ద్వారా భగవంతుడిని పొందే మార్గం లభిస్తుంది అని భావిస్తారు. కాని, వీటి ద్వారా ఎవరికీ భగవంతుడు లభించజాలడు. ఇక్కడకు కూడా కొందరు అటువంటివారు వస్తారు, దర్శించుకునేందుకు జగదాంబ మందిరంలోకి వస్తారు. వీరి బుద్ధిలో ఏమీ కూర్చోలేదు అని బాబా భావిస్తారు. మీ మనోకామనలన్నీ పూర్తవుతున్నాయి. జగదాంబ పాత్ర ఖచ్చితంగా కొనసాగుతోంది. తప్పకుండా జగదాంబ పాత్ర ఉన్నతమైంది. మొదట

లక్ష్మి, ఆ తర్వాత నారాయణుడు. ఇది మీ అంతిమ జన్మ, మీ లెక్కాపత్రాలను ఇక్కడే తీర్చుకోవాలి. కర్మభోగాన్ని అనుభవించి విముక్తులవ్వాలి, తండ్రి స్మృతిలో ఉండాలి. నిజానికి పిల్లలు ఒక్క తండ్రినే స్మృతి చేయాలి. దేహధారుల్ని స్మృతి చేస్తే ఆ సమయం వ్యర్థమవుతుంది. ఎవరైనా నిరంతరం స్మృతి చేయడమన్నది జరుగజాలదు. నిరంతరము స్మృతి చేయగలిగే వస్తువేదీ లేదు. భార్య భర్తను కూడా నిరంతరం స్మృతి చేయలేదు. తప్పకుండా వంట వండుతుంది, పిల్లలను సంభాళిస్తుంది మరి అప్పుడు పతి అయితే గుర్తుకు రాడు కదా! ఇక్కడైతే మీరు నిరంతరమూ స్మృతి చేసే అభ్యాసమును చేయాలి, తద్వారా చివరిలో ఒక్క తండ్రి స్మృతి మాత్రమే ఉండే స్థితి ఏర్పడగలదు. ఇది చాలా పెద్ద పరీక్ష, రత్నాల మహిమ కూడా చాలా ఉన్నతమైంది. ఎవరికైనా గ్రహచారం కూర్చుంటే రత్నాల ఉంగరాన్ని ధరిస్తారు. చివరి సమయంలో ఒక్క తండ్రి స్మృతి మాత్రమే ఉండాలి, అందులోనూ బుద్ధి లైను చాలా క్లియర్గా ఉండాలి, ఇంకెవరి స్మృతి కలగకూడదు, అప్పుడే మాలలోని మణులుగా అవ్వగల్గుతారు. నవరత్నాల మహిమ చాలా భారీ మహిమ. కావున ఇప్పుడు ఇక నిరంతరం స్మృతి చేసే అభ్యాసము చేయాలి. ఇప్పుడు 2, 3 గంటలు కొందరు కష్టంగా స్మృతి చేస్తారు. ఎంతెంతగా ప్రపంచంలో ఉపద్రవాలు పెరుగుతూ ఉంటాయో అంతగా మీకు నిశ్చయం పెరుగుతూ ఉంటుంది, మనస్సు తొలగిపోతూ ఉంటుంది. ఎంతోమంది మరణిస్తారు. మాయ చాలా పాత శత్రువని బుద్ధి కూడా చెబుతుంది. శత్రువు లేని స్థానమంటూ ఏదీ లేదు.

ఇప్పుడు పిల్లలైన మీరు అశుద్ధుల నుండి స్వచ్ఛముగా అవుతున్నారు. మనం పతితుల చేతి వంటను తినజాలమని మీకు జ్ఞానము ఉంది. ఎలాంటి అన్నమును తింటామో అలాంటి మనస్సు ఏర్పడుతుంది అన్న గాయనము కూడా ఉంది. చెడు వస్తువులను ఎవరైతే ఖరీదు చేస్తారో, తయారుచేస్తారో, ఎవరైతే తింటారో వారందరిపైనా పాపము ఏర్పడుతుంది. తండ్రి అయితే అన్ని విషయాలను బాగా అర్థం చేయిస్తారు. పిల్లలైన మీరు రిఫ్రెష్ అయి ఇక్కడినుండి వెళతారు. రోజంతా బుద్ధిలో సృష్టిచక్రము తిరుగుతూ ఉండాలి, మన ఇల్లు గుర్తుండాలి. ఇక్కడి నుండి మీరు మీ లౌకిక ఇంటికి వెళితే మీ స్థితిలో తేడా ఏర్పడుతుంది. ఎందుకంటే సాంగత్యం అలా అయిపోతుంది. ఇక్కడ కూర్చొని ఉంటూ కూడా కొందరి బుద్ధియోగం బయటకు వెళ్ళిపోతుంది. కావుననే పూర్తి ధారణను చేయలేరు. ఆత్మలైన మీకు అనంతమైన తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మీరు ఒక ఆత్మ, మీరు ఈ శరీరం ద్వారా కార్యమును చేస్తున్నారు. మనం తండ్రి నుండి శ్రీమతమును తీసుకుని మన రాజ్యభాగ్యమును తీసుకుంటున్నామని మీకు తెలుసు. మరి మీకు ఎంతటి సంతోషం ఉండాలి! అతీంద్రియ సుఖమును గూర్చి గోపీవల్లభుని పిల్లలను అడగండి అన్న గాయనము కూడా ఉంది. ఎంత ఎక్కువ స్థితి తయారవుతుందో, ఎంత వృద్ధిని పొందుతూ ఉంటారో అంతగా సంతోషపు పాదరసమనే మీటరు కూడా పైకెక్కుతూ ఉంటుంది, నిశ్చయం కూడా పక్కా అవుతూ ఉంటుంది. ధారణపై ఎక్కువ ధ్యానమును ఇస్తూ ఉన్నట్లయితే మీ బుద్ధిపై నిశ్చయం కూడా పెరుగుతూ ఉంటుంది. ముందుముందు మీ విహంగ మార్గపు సేవ జరుగుతూ ఉంటుంది. ఎవరికైనా బాణము బాగా తగిలే విధంగా యుక్తులను కనుగొంటూ ఉండాలి. ముఖ్యమైనది తండ్రి పరిచయమును ఇవ్వడము. అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వం లభిస్తుంది. తాను జ్ఞానసాగరుడు కూడా. జ్ఞానం ద్వారానే మనుష్యులు పావనంగా అవుతారు. పతిత పావనుడు ఆ తండ్రియే. సర్వవ్యాపి విషయం ద్వారా భక్తి కూడా కొనసాగజాలదు అన్న ఒక్క పాయింట్నే మీరు లేవనెత్తండి, ఈ విషయమును బాగా అర్థం చేయించాలి. వీరి జ్ఞానం ద్వారా వినాశనం జరుగుతుంది అని వారు అంటారు. ఈ రుద్రజ్ఞాన యజ్ఞం ద్వారా వినాశజ్వాల వెలువడుతుంది అని మీరు కూడా అంటారు. వారు చెప్పేదీ నిజమే, విషయాన్ని అంగీకరించకపోతే వినాశనమే జరుగుతుంది, ఇంకేం జరుగుతుంది! కల్పపూర్వం కూడా వినాశనం జరిగింది. భగవానువాచ- రుద్రజ్ఞాన యజ్ఞంలో ఇవన్నీ స్వాహా అవుతాయి. వీరి జ్ఞానమే ఇటువంటిది అని వారు భావిస్తారు, కావుననే ఎదుర్కొంటారు. చాలా భక్తి చేయడం ద్వారా భగవంతుడు లభిస్తాడు అని వారు భావిస్తారు. ఎవరైతే ఎక్కువగా భక్తి చేస్తారో వారికే భగవంతుడు లభిస్తాడు అని మనం కూడా అంటాము. కాని ఈ విషయాలను అర్థం చేసుకునేందుకు మనుష్యులు చాలా కష్టపడవలసి వస్తుంది. కల్పపూర్వం కూడా పిల్లలైన మీరు తండ్రి సహాయం ద్వారా నరకమును స్వర్గంగా తయారుచేశారు. మరి తప్పకుండా నరకపు వినాశనం కూడా జరిగే ఉంటుంది కదా! ఎప్పుడైతే నరకపు వినాశనం జరుగుతుందో అప్పుడు స్వర్గ స్థాపన జరగగలదు. భారతదేశం తప్పకుండా పావనంగా ఉండేది అని మీరు అర్థం చేయించగలరు. తప్పకుండా స్వర్గం ఉండేది అని ఏ ధర్మం వారైనా అంటారు. ప్రాచీనము అనగా అన్నింటికన్నా పాతది. అది స్వర్గమే కదా! ఏదైతే పాతబడిపోతుందో అది మళ్ళీ కొత్తదవుతుంది. ఇది పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. తప్పకుండా ఈ దేవీ దేవతల రాజ్యము ఉండేది, అది ఇప్పుడు లేదు. మళ్ళీ ఆది సనాతన దేవీ దేవతా ధర్మమును స్థాపన చేయిస్తున్నారు. ఎవరి సహాయం ద్వారా? సర్వుల నిరాకార తండ్రి ద్వారా. వారు సర్వాత్మల తండ్రి. ఈ విషయాలను గూర్చి మీకు తెలుసు. మీరు ఎంత సాధారణంగా ఉన్నారు! నేను కూడా పేదల పాలిటి పెన్నిధిని అని తండ్రి అంటారు. మీరు పేదలు కదా! మీ వద్ద ఏముంది? మీరు

సర్వస్వమును భారతదేశం కొరకై స్వాహా చేశారు. మీరు ఎంత పెద్ద రావణునితో యుద్ధం చేస్తారు! మీది శక్తిసేన కదా! వందేమాతరం అని గానం చేయబడ్డది. అపవిత్రులు పవిత్రులకు వందనం చేస్తారు. తాను ఏ మాత? వారు భూమాత అని భావిస్తారు. కాని ఇది ఈ భూమిపై ఉండేవారి విషయం. జగదాంబ ఉంటే మరి తప్పకుండా పిల్లలు కూడా ఉంటారు. ఈ దిల్వాడా మందిరం స్మృతిచిహ్నంగా తయారుచేయబడి ఉంది. కుమారీలు, అదర్కుమారీలు కూడా ఉన్నారు. వారిని మాత అని కూడా అనేస్తారు. బాబా, మేము బి.కె.లము మమ్మల్ని మాతా అని అనేందుకు బదులుగా కుమారీ అని అనండి, మేము కన్యలము అని మీరు అంటారు. ఇవి అర్థం చేసుకోవలసిన ఎంత గుహ్యమైన విషయాలు! కాని వీటిని ధారణ చేయలేరు. పాత జన్మజన్మాంతరాల భావాలు కూర్చొని ఉన్నాయి, అవి తెగనే తెగడం లేదు. ఇప్పుడు బాబా మనముందు కూర్చుని ఉన్నారని మీ బుద్ధిలో ఉంది. వారు ఆత్మలతో మాట్లాడుతున్నారు. తండ్రి ఈ శరీరంలోకి ప్రవేశించారు. తండ్రి వచ్చి అలౌకిక దివ్య కర్తవ్యాన్ని చేస్తారు, పతితులను పావనంగా తయారుచేసేందుకు చదివిస్తారు. పూర్తిగా గుర్తుండాలి. మనల్ని పతితపావనుడైన శివబాబా చదివిస్తారు. పతితపావనుడు అందరికన్నా ఉన్నతమైనవారు. అలాగే వారు తండ్రి, శిక్షకుడు కూడా. మొట్టమొదట పతితపావనుడు అన్న పదము రావాలి. వారిని ఓ గాడ్ ఫాదర్, రండి అని తలుచుకుంటారు. మీరు వచ్చి మాకు మళ్ళీ రాజయోగాన్ని నేర్పించండి అని అంటారు. నేను మళ్ళీ పిల్లలైన మీకు సహజ జ్ఞానమును మరియు యోగమును నేర్పుతున్నాను, ఇందులో పుస్తకాలు మొదలైనవాటి విషయమేదీ లేదు, వారు అలా పేరు పెట్టేశారు అని తండ్రి చెబుతారు. ఇప్పుడు తండ్రి మీకు అర్థాలుగా అయ్యే శిక్షణను ఇస్తున్నారు. నిత్యము కొత్త కొత్త పాయింట్లు లభిస్తాయి. ఇతర గీతలు, గ్రంథాలు మొదలైనవేవైతే తయారుచేస్తారో వాటిలో ఏమీ కలపరు లేక తొలగించరు, అలాగే వినిపిస్తారు. కాని ఇక్కడ ఎడిషన్ చేయబడుతుంది, కొన్ని తొలగించబడతాయి కూడా. రోజు కొత్త కొత్త పాయింట్లు లభిస్తాయి. ఈ జ్ఞానము చాలా అద్భుతమైనది, ఇంకే శాస్త్రములోనూ ఇది లేదు. కామం మహాశత్రువు, భగవానువాచ- దేహ సహితంగా అందర్నీ మరిచిపోండి, ఒక్కరినే స్మృతి చేయండి. నేను ఆత్మలైన మిమ్మల్నందర్నీ తిరిగి తీసుకువెళతాను, నేను అకాలమూర్తిని, మహాకాలుడను. నేను పిల్లలందర్నీ తీసుకువెళ్ళేందుకు వచ్చాను, కావున మీకు సంతోషం ఉండాలి కదా!

ఇప్పుడు మనం ఇంటికి వెళతామని మీకు తెలుసు. త్వరత్వరగా జాగృతమై తండ్రి నుండి వారసత్వమైతే తీసుకోవాలి. అప్పటివరకు యుద్ధము జరుగదు. నేనేమీ చేయలేను, మొదట రిహార్సల్ జరుగుతుంది, ఇప్పుడైతే రాజులు మొదలైనవారు కూడా లేరు, రాజస్థాన్ గూర్చి మీరు అర్థం చేయించవచ్చు. రాజస్థాన్ అన్న పేరు ఎందుకు వచ్చిందో మీకు తెలుసా అని అడగండి. భారతదేశంలో లక్ష్మీనారాయణుల రాజ్యం ఉండేది కదా, మళ్ళీ ఆ రాజ్య స్థానంగా అవ్వాలి, అది మళ్ళీ ఇప్పుడు స్థాపన అవుతోంది. మనకు తెలుసు, కాని ఎప్పుడైతే బుద్ధిలో కూర్చుంటుందో అప్పుడే సంతోషపు పాదరసం పైకెక్కుతుంది, భక్తిమార్గంలో ఈ దేవతల మందిరాలను నిర్మిస్తారు. భారతదేశంలో ఎంత ధనం ఉండేది! మనం మళ్ళీ దీనిని దైవీ రాజస్థానంగా తయారుచేస్తాము. మీరు వచ్చి ఈ విషయాలను అర్థం చేసుకోండి. అర్థం చేయించే అభిరుచి కూడా ఉండాలి. ఇది కూడా సెమినారే కదా! సేవ ఎలా చేయాలి? కుమారీలు, కుమారులు, గోపులు అందరూ కలిసే వింటారని బాబా అర్థం చేయించారు. ఉన్నతోన్నతుడు ఒక్క భగవంతుడే, కృష్ణుడు కాదు. కావున మీరు రాజస్థాన్ గూర్చి అర్థం చేయించవచ్చు. తప్పకుండా రాజస్థానా ఉండేది. ఎవరి మందిరాలైతే నిర్మింపబడి ఉన్నాయో వాటినే మళ్ళీ మనం తయారుచేస్తున్నాం. తండ్రి మనకు రాజయోగాన్ని నేర్పిస్తున్నారు. మీరు కూడా ప్రయత్నించండి, అప్పుడు ఇక అర్ధకల్పం వరకూ మళ్ళీ ఎప్పుడూ ఏడ్వవలసిన అవసరం ఉండదు. మనం రాముని శ్రీమతం ద్వారా రావణునిపై విజయం పొందుతున్నాము. ఈ పదాలు వింటే లోపలికి వచ్చి చూస్తారు. ఎవరికైతే బాణం తగులుతుందో వారు అర్థం చేసుకునేందుకు వచ్చేస్తారు. ఈ అనంతమైన సెమినార్ను బాబా రోజు చేస్తారు. ఇది ఆత్మలు పరమాత్మతో చేసే సెమినార్. అచ్ఛా.

మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలకు మాత పిత బాప్దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. కర్మభోగమునుండి విముక్తులయ్యేందుకు ఒక్క తండ్రి స్మృతిలోనే ఉండాలి. దేహధారుల స్మృతిలో సమయాన్ని వ్యర్థం చేసుకోకూడదు, బుద్ధి లైన్ ను చాలా క్లియర్ గా ఉంచుకోవాలి.

2. భోజనం చాలా శుద్ధమైనదే తినాలి, ఎటువంటి అన్నమును తింటారో అటువంటి మనస్సు ఉంటుంది,

కావున ఏ అపవిత్రుల చేతి వంటను తినకూడదు. బుద్ధిని స్వచ్ఛముగా చేసుకోవాలి.

వరదానము:- బ్రాహ్మణ జీవితములో అలౌకిక ఆనందమును అనుభవము చేసే కర్మల గుహ్య గతియొక్క జ్ఞాతా భవ.
బ్రాహ్మణ జీవితము ఆనందాల జీవితము, కానీ ఆనందములో ఉండటము అంటే అర్థము ఏదొస్తే అది చెయ్యటము, మస్తీలో ఉండటము అని కాదు. ఈ అల్పకాలపు సుఖపు ఆనందము మరియు అల్పకాలికమైన సంబంధ-సంపర్కాల ఆనందము సదాకాలపు ప్రసన్నచిత్త స్థితికంటే భిన్నమైనది. ఏది మాట్లాడాలనిపిస్తే అది మాట్లాడాము, ఏది చెయ్యాలనిపిస్తే అది చేసాము - మేమైతే ఆనందములో ఉంటాము, ఇలా అల్పకాలపు మన్మౌజీలు(యథేచ్ఛగా వ్యవహరించేవారు)గా అవ్వకండి. సదాకాలికమైన అలౌకిక ఆనందములో ఉండండి - ఇదే యథార్థమైన బ్రాహ్మణ జీవితము. ఆనందముతోపాటు కర్మల గుహ్యగతిని తెలుసుకున్న జ్ఞాతలుగా అవ్వండి.

స్లోగన్:- అహమ్ మరియు వహమ్(అహంకారము మరియు భ్రమ)లలోకి వచ్చేందుకు బదులుగా అందరిపై రహమ్(దయ)ను చూపించండి.